## కేసీఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి



వివరాలు 02లో..


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
గురువారం
14-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


# ఐదేళ్లలో 22,217 ఎన్నికల బాండ్లు జారీ..



- 22,030 బాండ్లను నగదు రూపంలోకి.. మిగతా సొమ్ము పీఎం సహాయ నిధికి జమ
- సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ వివరణ..



**న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి 13:**

ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలు తెలుపుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బుధవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. 2019 ఏప్రిల్ 1 నుంచి.. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 2024 ఫిబ్రవరి 15 వరకూ.. 22,217 ఎన్నికల బాండ్లను జారీ చేసినట్టు అందులో వెల్లడించింది. వాటిలో 22,030 బాండ్లను వివిధ రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నట్టు తెలిపింది. ఏ ఎలక్టోరల్ బాండ్‌ను ఎవరు కొన్నారు? ఏ రోజు కొన్నారు? దాని విలువ ఎంత? అనే వివరాలన్నింటినీ సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో మిగతా 2లో..



# మరో నలుగురు అభ్యర్థులు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్





2



# బీజేపీ రెండో జాబితా విడుదల

## మొత్తం 72మందికి చోటు

తెలంగాణ నుంచి మరో ఆరుగురికి స్థానం

- ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపి సోయం బాపూరావుకు మొండిచేయి
- మాజీ ఎంపి గోడం నగేశ్‌కు అవకాశం
- మహబూబ్‌నగర్-డికె.అరుణ, మెదక్-రఘునందన్, మహబూబాబాద్-సీతారాం నాయక్, నల్లగొండ-సైదిరెడ్డి, పెద్దపల్లి-గోమాస శ్రీనివాస్
- జితేందర్ రెడ్డిని పక్కన పెట్టిన బిజెపి అధిష్టానం

**న్యూఢిల్లీ కెరటం న్యూస్-మార్చి13:**

బీజేపీ రెండో జాబితా విడుదలైంది. 72 మందితో కూడిన సెకండ్ లిస్టును ప్రకటించగా తెలంగాణ నుంచి ఆరుగురికి చోటు లభించింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, మహబూబాబాద్ సీతారం నాయక్, మహబూబ్‌నగర్ నుంచి డీకే ఆరుణ పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఫస్ట్ లిస్టులో 9 సీట్లకు అభ్యర్థులను మిగతా 2లో..





# ఇంకుడు గుంతలపై నిర్లక్ష్యం వద్దు

- వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోండి..
- ప్రభుత్వ శాఖలకు హైకోర్టు సూచన

**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి 13:**

వాన నీటి సంరక్షక వ్యవస్థల (ఆర్‌డబ్ల్యూహెచ్‌ఎస) పట్ల నిర్లక్ష్యం వహిస్తే బెంగళూరులో నెలకొన్నటువంటి తాగునీటి ఎద్దడి పరిస్థితులు హైదరాబాద్‌లోనూ నెలకొనే ప్రమాదం ఉందని హైకోర్టు హెచ్చరించింది. నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలను గుర్తించాలని, తెలంగాణ జల, భూ, వృక్ష చట్టం అమలు చేయాలని, అర్బన్ లోకల్ బాడీలు, గ్రామాల్లో సైతం వాననీటి సంరక్షణ నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2005 నాటి ఒక కేసుపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ఆదేశాలు మిగతా 2లో..



## రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

- ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతు:తమ్మినేని

వివరాలు 02లో..

## ఘనంగా తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి

వివరాలు 02లో..

## కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం..

- కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు.
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో కాలయాపన చేసింది.
- మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు ఎన్నో ఉద్యమాలు చేశాం.
- మున్నూరుకాపు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు

2



# రైతులందరికీ రైతు భరోసా

- 200 యూనిట్ల వరకు బిల్లు కట్టాల్సిన పనిలేదు
- సంఘం బండ పూర్తి చేస్తాం
- ముందు చూపుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞం చేపట్టింది
- పాలమూరు నుంచి వచ్చిన సీఎం కృష్ణాజలాలు మళ్ళించే కార్యక్రమాన్ని ప్రారంభించారు
- కృష్ణ, గోదావరి జలాలను మళ్లించే శక్తి సామర్థ్యాలు, ఆలోచన కలిగిన నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి
- మక్తల్ సభలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

**కెరటం న్యూస్ మధిర ప్రతినిధి :**

ఈ రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. కొండలు రాళ్లు, రోడ్లకు, భూస్వాములకు కాకుండా సాగు చేసుకుంటున్న నిరుపేదలకు రైతు భరోసా అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే మొదట ఒక్క ఎకరం తో మొదలుపెట్టి మూడు ఎకరాల వరకు రైతులకు నగదు జమ చేశాం తాజాగా 4 ఎకరాల రైతులకు డబ్బులు వేయడం మొదలుపెట్టాం త్వరలోనే మిగిలిన రైతులందరికీ నగదు జమ చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుపేదలు మిగతా 2లో..

# రాష్ట్ర క్యాబినెట్‌లో భట్టి నెంబర్2..

- జోన్ 3నుండి జోన్ 2లోకి మారుస్తూ ఉత్తర్వులు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కెరటం న్యూస్ మధిర ప్రతినిధి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర క్యాబినెట్లో చాలా పవర్ ఫుల్ అని ఆయనే నెంబర్ 2 అని భారీ సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తం కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్ఎస్పి సాగునీటి కాలువలకు చివరి ఆయకట్టు ఎర్రుపాలెం, మధిర మండలాలకు ఇప్పటివరకు జోన్ 3 నుంచి సాగు నీరు సరఫరా అవుతున్న క్రమంలో చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి ఉన్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు జోన్ 3ని జోన్ 2 లోకి మారుస్తూ అధికారికంగా ఈరోజు నుంచే ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.



## ఉచిత కరెంటుపై గ్రామాలలో మహిళల ఆనందం

**కెరటం న్యూస్ చింతకాని :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చింతకాని మండలం మాజీ జెడ్పిటిసి కూరపాటి తిరిష హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో ఆరు సంక్షేమాలు పథకాల్లో అన్ని ప్రవేశపెడతామని మాట చెప్పి మాట ప్రకారం అన్ని ప్రవేశపెట్టిందని అన్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్, 200 యూనిట్లు ఫ్రీ కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి విషయాలపై ఇప్పటికే ప్రారంభించారని ఈ సంక్షేమ పథకాల వల్ల గ్రామాల్లోని మహిళలు కాంగ్రెస్ మిగతా 2లో..

# కేసీఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి13:

ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం' అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు. భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుందన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. టీఆర్ఎస్ స్థానంలో కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని, దేశంలో గత్తెర లేప్త భూకంపం సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ కుర్చీ మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసిఆర్ పాలనలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీన ఏర్పడిందని, అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసిఆర్ గుర్తుంచుకోవాలని పొంగులేటి అన్నారు.

# రైతులందరికీ రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

200 యూనిట్ల వరకు కరెంటు కాల్చుకుంటే బిల్లు కట్టాల్సిన పని లేదన్నారు. ఎవరైనా లబ్ధిదారుల పేర్లు పొరపాటున లిస్టులో రాకపోయినా బిల్లు కట్టాల్సిన పనిలేదని వారిని ఒత్తిడి చేయొద్దని మా అధికారులకు స్పష్టంగా చెప్పినట్టు భట్టి భరోసా ఇచ్చారు. లిస్టులో రానీ అర్హులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మీ కరెంట్ బిల్లు , తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అందించి జీరో బిల్లు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది... చేసేదే చెబుతుంది అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాం, మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రారంభించాం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాం. ముందే చెప్పాం మొదలు పెట్టామన్నారు. ఇటీవలే భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముందుచూపుతోనే ఈ రాష్ట్రంలో జలయజ్ఞం కార్యక్రమాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే 70 వేల ఎకరాలకు నీరు అందించే సంఘం మండ బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు. బండ పగలగొడితే 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కోరారు. బండ పగిలి గలగల నీరు పారుతుంటే అంతకంటే ఆనందం ఏముంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే గత 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కటి పూర్తి కాలేదన్నారు. పైన రిజర్వాయర్ కింద కాలువలు పూర్తయిన ఒక బండ పగలగొట్ట లేకపోయినా చరిత్ర గత ప్రభుత్వాన్ని అన్నారు. వారి నిర్లక్ష్యం మూలంగా నీళ్లు లేక పదేళ్లపాటు ఈ ప్రాంత రైతులు పంటలను ఎండబెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. కృష్ణ గోదావరి దక్కన్ పీఠభూమి అర్థం చేసుకున్న నాయకుడు జల వనరుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షునిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఉత్తంకుమార్ రెడ్డి కృష్ణ, గోదావరి జలాలను మళ్ళించే శక్తి సామర్థ్యాలను ఆలోచన కలిగిన నాయకుడన్నారు. పాలమూరు ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఈ ప్రాంతం పై ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పాలమూరు సమస్యలు తెలిసే జూరాల నుంచి కొడంగల్ నారాయణపేట ప్రాంతాలకు ఎత్తిపోతల ద్వారా కృష్ణ నీళ్లు మళ్లించే కార్యక్రమాన్ని ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థిగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ డాక్టర్ వంశీచందర్ రెడ్డిని ప్రకటించింది. వంశీని గెలిపించండి మీకు ఇచ్చిన హామీలన్నిటిని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఇందిరమ్మ రాజ్యం మక్తల్కు అండగా ఉంటుందన్నారు. వంశీచందర్ రెడ్డి విద్యార్థి యువజన నాయకుడిగా ఎదిగారని తెలిపారు. వంశీ గెలవక ముందే వందల కోట్ల నిధులు పాలమూరుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు గెలిచాక ఏ ఎంపీ చేయని విధంగా వంశీ పని చేస్తాడు అన్న పూర్తి నమ్మకం తనకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావాలి విద్యార్థులు చదువుకోవాలి నిరుద్యోగులకు ఉపాధి దొరకాలి అనే ప్రణాళికలు చేయగలిగిన చదువుకున్న వ్యక్తి వంశీ ఎంపీ అయితే ఈ ప్రాంతానికి ఇంతకన్నా ఎక్కువ ఏమీ ఉంటుంది అన్నారు. 33/11కేవీ సబ్ స్టేషన్, దేవరకద్రలో డిగ్రీ కళాశాల వంటి పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.

# ఐదేళ్లలో 22,217 ఎన్నికల బాండ్లు..

(మొదటి పేజీ తరువాయి..)

పొందుపరచినట్టు ఎస్‌బీఐ తెలిపింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాలంటూ ఫిబ్రవరి 15న తాము ఇచ్చిన తీర్పు అమలుపై తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ ఎస్‌బీఐ చైర్మన్, ఎండీ అఫిడవిట్ దాఖలు చేయాలంటూ సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈమేరకు ఎస్‌బీఐ చైర్మన్ దినేశ్‌కుమార్ ఖారా ఈ అఫిడవిట్‌ను కోర్టుకు సమర్పించారు. తాము జారీ చేసిన ఎలక్టోరల్ బాండ్లను ఏ పార్టీ, ఏ తేదీన నగదు గా మార్చుకుందనే వివరాలను ఈసీకి సమర్పించిన ట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దానిప్రకారం.. 2019 ఏప్రిల్1




నుంచి ఏప్రిల్11 నడుమ 3,346 ఎన్నికల బాండ్లు జారీ చేయగా వాటిలో 1,609 బాండ్లను పార్టీలు నగదుగా మార్చుకోగా..

2019 ఏప్రిల్12 నుం చి 2024 ఫిబ్రవరి15 నడుమ 18,871 బాండ్లు జారీకాగావాటిలో 20,421 బాండ్లను పార్టీలు నగదు చేసుకున్నాయి. ఎలక్టోరల్ బాండ్లను పొందిన రాజకీయ పార్టీలు వాటిని 15రోజుల్లోగా నగదుగా మార్చుకోకుంటే ఆమొత్తం ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి బదిలీ చేయాల్సి ఉంటుంది. ఈమేర కు.. పార్టీలు నగదుగా మార్చుకోని 187బాండ్లను రిడీమ్ చేసి పీఎం జాతీయ సహాయనిధికి జమచేసినట్టు ఎస్‌బీఐ తన అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా.. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పుపై ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ కోరాలంటూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) అధ్యక్షుడు ఆదిష్ సి అగర్వాలా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు లేఖ రాయడాన్ని బార్ అసోసియేషన్ ఖండించింది. అధ్యక్షుడు అలా లేఖ రాయడానికి తామె లాంటి అధికారమూ ఇవ్వలేదని.. అందులో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను తాము సమర్థించట్లేదని అందులో తేల్చిచెప్పింది. ఆదిష్ సి అగర్వాలా లేఖ.. సుప్రీంకోర్టు అధికారాలను తగ్గించేలా ఉందని, దాన్ని తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నామని పేర్కొంది. కాగా ఎస్‌బీఐ నుంచి ఎన్నికల బాండ్ల వివరాలు అందాయని, వాటిని సుప్రీం ఆదేశాల మేరకు నిర్ణీతసమయంలోగా తమ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని సీఈసీ రాజీవ్‌కుమార్ జమ్ములో తెలిపారు.

# బీజేపీ రెండో జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించిన బీజేపీ తాజా జాబితాతో తెలంగాణలో మొత్తం 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్ లో పెట్టింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో ఆయన కేసీఆర్ తో భేటీ అయ్యారు. ఇక ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు, మహబూబ్ నగర్ సీటు ఆశించిన జితేందర్ రెడ్డిలకు అధిష్టానం బిగ్ షాకిచ్చింది. మొత్తం 10 రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలికి సంబంధించిన అభ్యర్థులనూ బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ(2), గుజరాత్(7), హరియాణా(6), హిమాచల్ ప్రదేశ్(2), కర్ణాటక(20), మధ్యప్రదేశ్(5), మహారాష్ట్ర(20), త్రిపుర(1), ఉత్తరాఖండ్(2), దాద్రా నగర్ హవేలి(1) స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ ఇప్పటికే ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాని విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 195 మంది అభ్యర్థులతో కూడిన ఆ తొలి జాబితాలో తెలంగాణ నుంచి మొత్తం 9 మంది చోటు సంపాదించారు. ఇప్పుడు తాజాగా ఆ పార్టీ 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాని విడుదల చేసింది. ఇందులో ఆరుగురు తెలంగాణ అభ్యర్థులు స్థానం దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపిని కాదని బిఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన మాజీ ఎంపి గోడం నగేశ్‌కు స్థానం కల్పించారు. అలాగే మహబూబాబాద్‌లో కూడా మాజీ ఎంపి సీతారాం నాయక్ ఇటీవలే బిజెపిలో చేరగా ఆయనకు కూడా టిక్కెట్ కేటాయించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే శానం సైదిరెడ్డికి టిక్కెట్ ఇవ్వడం గమనార్హం. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికే టిక్కెట్లు కేటాయించారు. అందరూ ఊహించినట్లుగానే మెదక్ ఎంపి సీటును రఘునందన్ రావుకు కేటాయించారు. ఇప్పటికే మల్కాజిగిరి స్థానాన్ని ఈటెల రాజేందర్‌కు కేటాయించారు.

# మరో నలుగురు అభ్యర్థులు..

హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి 13:

రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మరో నలుగురు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించింది. చేవెళ్ల నుంచి ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్ నుంచి ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య, జహీరాబాద్ అభ్యర్థిగా గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం అభ్యర్థులను ప్రకటించారు. తాజాగా నలుగురు అభ్యర్థుల ప్రకటనతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల జాబితా తొమ్మిదికి చేరింది. ఇంకా 8 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించాల్సి ఉంది. కాగా, తొలి జాబితాలో బీఆర్ఎస్. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, )మహబూబ్ నగర్-మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఖరారు చేసింది.

# ఇంకుడు గుంతలపై నిర్లక్ష్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి..)

జారీ చేసింది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉందని.. తాగునీటి వినియోగాన్ని నియంత్రించేలా, నీటి సంరక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని పేర్కొంటూ జర్నలిస్టు పీఆర్ సుభాష్ చంద్రన్ 2005లో హైకోర్టుకు లేఖ రాశారు. సదరు లేఖను సుమోటోగా స్వీకరించిన అప్పటి హైకోర్టు.. తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం నిపుణుల కమిటీని నియమించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి పలు కీలక సూచనలతో కూడిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. కాగా ఈ పిటిషన్ బుధవారం మరోసారి చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వీ సిద్ధివర్ధన వాదనలు వినిపిస్తూ.. ఈ పిటిషన్‌కు కాలం చెల్లిపోయిందని.. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విషయంలో నిబంధనలు పాటిస్తున్నామని తెలిపారు. ఈ కేసులో అమికస్ క్యూరీ (కోర్టు సహాయకులు)గా ఉన్న సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాశ్‌రెడ్డి.. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిపుణుల కమిటీ సూచనలు, చట్టాల అమలు గురించి ధర్మాసనానికి వివరించారు. పిటిషన్‌కు కాలం చెల్లిపోయిందన్న ప్రభుత్వ వాదనను ఆమోదించలేమని పేర్కొన్న ధర్మాసనం.. నిర్లక్ష్యం వహిస్తే హైదరాబాద్‌లోనూ బెంగళూరు తరహాలో తాగునీటి కటకట ఏర్పడుతుందని హెచ్చరించింది. వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటూ.. వివిధ ప్రభుత్వ శాఖలకు హైకోర్టు పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

# ఉచిత కరెంటుపై గ్రామాలలో మహిళల ఆనందం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అండగా ఉంటామని గ్రామాల్లోని మహిళలు చెబుతున్నారని ఆమె అన్నారు, ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు, గ్రామంలో ఎవరికైనా గృహ జ్యోతి సంబంధించి పథకాలు రానివారు చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు, గ్రామాల్లో అందరికీ ఆరు గ్యారంటీల పథకాలు అందుతాయని అన్నారు, పథకాలు పై తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరారు.ద

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కెరటం న్యూస్ ఖమ్మం అర్బన్:

ఈరోజు కోయచలక గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేనుసారం గొర్రె రాధా.కొత్తపల్లి వెంకటలక్ష్మికి కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం ఎం.పీ.పీ గౌరీ ఎమ్. ఆర్. ఓ వెల్సన్ .పి.ఏ సి ఎస్ చైర్మన్ తాత రఘురాం మండల నాయకులు మలీదు జగన్ ఎండపల్లి సత్య%శీ దిరిశాల వెంకటేశ్వర్లు లక్ష్మణ్ గౌడ్ నగేష్ కోయచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు మాజీ సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్ .అమరం అప్పారావు మేళ్లచెరువు భద్రయ్య లక్ష్మీనారాయణ బలుసుపార్టీ నాగేశ్వరరావు శేషయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి

కెరటం న్యూస్ ఖమ్మం:

తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా దరిపల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమం నందు కుమ్మరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా మొల్లమాంబ రాశారని, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిలివేరు జనార్ధన్, రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు, దునుకు వేలాద్రి, దరిపెల్లి శ్రీనివాస్, కుదురుపాక నరసయ్య, కుడారపు సూరిబాబు, కొత్తపల్లి చలపతిరావు, తీగుళ్ల వెంకటరమణ, తొర్లికొండ నరసింహారావు, గుడిమెట్ల రజిత, దరిపల్లి చంద్రశేఖర్, మొగిలిచర్ల సైదులు, ఖమ్మంపాటి రమేష్, మొగిలిచర్ల వెంకటేష్, మల్లికార్జున్, తిగుళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన కాంగ్రెస్‌కి కృతజ్ఞతలు

కెరటం న్యూస్ ఖమ్మం:

రాష్ట్ర సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి,మంత్రుల క్యాబినేట్ మీటింగ్ లో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మున్నూరుకాపు సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మున్నూరుకాపు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో కలిసి పారా నాగేశ్వరరావు మాట్లాడారు. మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ క్యాబినేట్ ఆమోదం కు కృషి చేసిన జిల్లా మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత కొన్నేళ్లుగా మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన కొరకు పోస్ట్ కార్డు ఉద్యమాలు, నిరహారదీక్షలు,బంద్ లు చేపట్టినప్పట్టినప్పటికి గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదన్నారు. మోసపూరిత మాటలు చెప్తూ కాలయాపన చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేస్తదిలే అన్నోళ్లకు, చెంపపెట్టులా ఉందన్నారు.మున్నూరుకాపు జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారు.చేతి వృత్తుల కులాల వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో, అదేవిధంగా మున్నూరుకాపు ప్రజలకు వ్యవసాయ పనిముట్లపై రాయితీ కల్పించాలని పారా నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్నూరుకాపు కుటుంబాల కు చెందిన పిల్లలకు ఉన్నత విద్యాభివృద్ధికి,ఆర్థికంగా,రాజకీయం గా దామాషా ప్రకారం బలోపేతం కొరకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి మున్నూరుకాపు జనాభా ఋణపడి ఉంటారని స్పష్టం చేశారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగానే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంఘం రాష్ట్ర కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ ప్రకటించిన ప్రభుత్వం అలంకార ప్రాయంగా కాకుండా అమలును వేగవంతం చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 54 శాతం ఉన్న బిసిలలో,24 శాతం ఉన్న మున్నూరుకాపు కులబంధావులకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని ఆకుల గాంధీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మున్నూరుకాపు పిల్లలకు విదేశీ ఉద్య నిమిత్తం ఆర్థిక సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టి విజయ్ కుమార్,ట్రెజరర్ జాబిశెట్టి శ్రీనివాసరావు,పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు మారిశెట్టి వెంకటేశ్వరరావు,ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య,ట్రెజరర్ పొన్నం వెంకటేశ్వర్లు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు మదూరి పూర్ణచందర్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పిన్ని కోటేశ్వరరావు, జిల్లా యూత్ అధ్యక్షులు పారా ఉదయ్,టౌన్ సెక్రెటరీ ముత్యం ఉప్పల్ రావు,టి.విజయ్,కావేరి సాయి,కేదాసు నర్సయ్య,గుండెపునేని నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన తిలక్

కెరటం న్యూస్ ఖమ్మం అర్బన్:

తాను అడిగిన వెంటనే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం నియోజకవర్గం 36 డివిజన్ లో హెల్త్ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించడం పట్ల ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి, ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ట్రంకు రోడ్డు లోని అర్బన్ ఎమ్ ఆర్ వో ఆఫీస్ ప్రక్కన డీ ఈ వో ఆఫీస్ నందు ఖమ్మం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం శంకుస్థాపన చేశారని హర్షం వ్యక్తం చేశారు. 15వ పంచవర్ష ప్రణాళిక నుంచి కోటి 43 లక్ష రూపాయలు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంజూరు చేశారని తిలక్ తెలిపారు. ఖమ్మం నగరం త్రీ టౌన్ ఏరియాలోని నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు పొందచ్చని ఆయన తెలిపారు.

# మున్నూరు కాపు నాయకత్వం వర్ధిల్లాలి

కెరటం న్యూస్ మధిర ప్రతినిధి: మధిర నియోజకవర్గ లో మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి మధిర నియోజకవర్గ మున్నూరు కాపు అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ , మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రత్యేకత హోదాను ప్రకటించిన దానికి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి కు, మల్లు భట్టి విక్రమార్క కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గం ముద్దుబిడ్డలైనటువంటి మున్నూరు కాపు తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు మన తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం మరియు మున్నూరు కాపు జాతి మొత్తం సీఎం రేవంత్ రెడ్డి కి ఋణపడి ఉంటదని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఏ అంశమైతే చేర్చారో మునూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు అది ఈరోజు అమలు దిశగా క్యాబినెట్ మీటింగ్ అనంతరం మన వేములవాడ ఎమ్మెల్యే మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆది శీనన్న ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు.



# శంఖు స్థాపన పనుల పర్యవేక్షణ

**కెరటం న్యూస్ మధిర**

బుధవారం మధిర పట్టణంలో పలు అభివృద్ధి పథకాలకు తెలంగాణ రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు.ట్యాంక్ బండ్ వద్ద ఇనాగ్రేషన్ స్టోన్‌ని మరియు హెలిపాడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పర్యవేక్షించటం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్, మున్సిపాలిటీ కమిషనర్ షఫీ ఉల్లా, మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోన ధని కుమార్ మునుగోటిట్యాంక్ బండ్ వద్ద ఇనాగ్రేషన్ స్టోన్ ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు కమిషనర్ షఫీ యుల్లా మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోనధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, షేక్ బాజీ, నూర్ మొహమ్మద్, సిద్ధం శెట్టి సందీప్ మొదలగువారు పరిశీలించటం జరిగింది

# జ్వర బాధితులకు వైద్యం

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండలంలోని పెద్ద కిష్టాపురం చిన్న కిష్టాపురం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారినపడి చాలా ఇబ్బందులు గురవుతున్నారని గార్ల మండల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తెలియపరచడంతో డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ వేణుగోపాల్ మరియు వారి వైద్య సిబ్బంది బుధవారం ఆ గ్రామాలను సందర్శించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గత కొన్ని రోజుల నుండి ఈ గ్రామాలలో ఇంటికి ఇద్దరు ఒక్కరు చొప్పున వైరల్ ఫీవర్ తో మంచాన పడి కోలుకోలేని పరిస్థితిలో ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతూ జబ్బు నయం కాక జ్వరాన పడినవారు అనేక మంది ఆందోళన గురికావడం జరిగిందని వైద్య సిబ్బంది సకాలంలో స్పందించకపోవడంతో జ్వరన పడిన ప్రజలు అనేక ఆందోళనకు గురయ్యారు దీనితో మా పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మంగళ బుధ వారాలలో వైద్య సిబ్బంది శిబిరాన్ని



ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు ఇలాగే ఎప్పటికప్పుడు ప్రజలకు వస్తున్న రోగాలను నిర్ధారణ చేసుకొని స్పందించాలని కోరుతున్నామని,సకాలంలో స్పందించిన వైద్య సిబ్బందికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గార్ల మండల కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.బీపీ షుగర్ తదితర వ్యాధులతో బాధపడుతూ శరీరం సహకరించగా కాళ్లు చేతులు లేని వారికి ఇంటి వద్దనే వైద్యాన్ని అందించాలని వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భీముడు నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి

# మొక్కులు చెల్లించిన ఎంపీ రవిచంద్ర

- కాలినడకన గుడికి చేరుకున్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు స్వామి వారికి తలనీలాలు సమర్పించిన ఎంపీ రవిచంద్ర
- దేశం సుభిక్షంగా ఉండాలని, లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు
- కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్ల జీవించాలని భగవంతున్ని వేడుకున్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు

**తిరుపతి, కెరటం న్యూస్ ప్రతినిధి**

పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలను శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికిన వేద పండితులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్టదైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.బుధవారం తెల్లవారుజామున వారు అలిపిరి నుంచి కాలినడకన ఏడుకొండలు ఎక్కి ఆలయానికి చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారి శ్రీవారి సేవకు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలు భక్తిప్రపత్తులతో శ్రీవెంకటేశ్వరుడిని దర్శనం చేసుకుని తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారికి సాదర స్వాగతం చెప్పి శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**దేశం సుభిక్షంగా ఉండాలి,బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలి: ఎంపీ రవిచంద్ర**

తెలంగాణతో పాటు దేశం,యావత్ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.ఎంపీ రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి బుధవారం తెల్లవారుజామున కాలినడకన తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు దేశం సుభిక్షంగా ఉండాలని,త్వరలో రానున్న లోకసభ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ఘన విజయం సాధించాలని, పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్ల జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.



## రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే

# కమ్యూనిస్టుల కర్తవ్యం..

- ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతును పొందగలుగుతాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, మార్చి 12, 2024 (బుధవారం)**

మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను అధ్యక్ష తన జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు, అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నాయని,




దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉం డాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒకవైపు మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూనే మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలు గుతామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరగబో యే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్య కర్తలు అహర్నిశలు పనిచే యాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీ యాలు చేస్తుందని, ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపో వద్దని, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశాకే ఓటు అడగాలని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వేసవి తీవ్రతతో నీళ్ళు లేక పంటలు ఎండి పోతున్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నంద్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, వశపొంగు వీరన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, బింగి రమేష్, మల్లెల సన్మతరావు, రాజు, తుషాకుల లింగయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండల్, పొన్నెకంటి సంగయ్య, సుమతి, బి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, మామిళ్ళ సంజీవరెడ్డితో పాటుగా మరో 150 మంది ఈ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్నారు.

## 20న జరిగే గిరిజన హక్కుల గర్జన

# సభను జయప్రదం చేయండి



**భూక్యా వీరభద్రం**


**ఖమ్మం, మార్చి 13, 2024 (బుధవారం)**

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని వేలాది మంది గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్‌లో గిరిజన సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం భూక్యా కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు అవకాశం కల్పించి బిజెపిని గద్దె దించడంలో గిరిజనులు కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు ఠాను నాయక్ స్ఫూర్తితో భూ పోరాటాలు, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం గిరిజన సంఘం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర గిరిజన హక్కుల సదస్సుకు తెలంగాణ యావత్ గిరిజన ప్రజలు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతి నిధులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మూడ్ గన్యా నాయక్, బానోతు బన్సీలాల్, భూక్యా నాగేశ్వరరావు, గుగులోత్ బాలు నాయక్, ధర్మ, రవితేజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లండి

**ఆర్జేసీ కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన గులాబీ బాస్**

**కవితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ దంపతులు**



**(కెరటం న్యూస్ హైద్రాబాద్)**

కొత్తగా పెళ్ళైన నూతన దంపతులను గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసారా ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఆర్జేసీ కృష్ణ కుమార్తె ధాత్రి దంపతులకు కేసీఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు కృష్ణ దంపతులతో పాటు నూతన వధూవరులు సైతం బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన వధూవరులకు కేసీఆర్ తో పాటు కవిత కూడా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకంగా ఇంటికి వచ్చిన కృష్ణతో పాటు ఆయన కుమార్తె దంపతులకు కూడా కేసీఆర్ పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సత్కరించారు.



# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన 25వ డివిజన్ ప్రజల

**కెరటం న్యూస్-ఖమ్మం**

పది రోజులుగా మున్సిపల్ నీటి సరఫరా నిలిచిపోయిందని ఆరోపిస్తూ 25 వ డివిజన్ గాంధీ పార్క్ ప్రాంతం వద్ద డివిజన్ ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్ మీదకు వచ్చి నిరసన తెలియజేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు . గత ప్రభుత్వంలో ఎప్పుడు ఈ విధంగా జరగలేదని అన్నారు . మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు . తాగునీరు లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు . నీటి ఎద్దడి మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు ప్రతిరోజు తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు .



# రైల్వే జీఎంకు వినతిపత్రం...

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల రైల్వే స్టేషన్ లో శాతవాహన లేదా ఇంటర్సిటీ నిలుపుదల చేయాలని ఒకటి రెండు ప్లాట్ఫారాలు అదనంగా పెంచాలని డిస్ప్లేలు, ఏర్పాటు చేయాలని గార్ల రైల్వే స్టేషన్ అప్డేట్ చేయాలని ప్రధాన డిమాండ్లతో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన గార్ల మండల పుర ప్రముఖులు సామాజిక సేవకులు, గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ నాయకులు, పానుగంటి రాధాకృష్ణ, ఎంఏ జలీల్, మురళి గౌడ్, ఈశ్వర్ లింగం, మాలోతు లాల్ సింగ్,( రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు) బాదం రాజేష్, సోమ్లా నాయక్, కుంగ్ ఫు శ్రీను, దాశరధి రాము, తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు భాస్కర్‌కు అభినందనలు,.



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**


మేడ్చల్ జిల్లాలో బి.ఆర్.టి.యు అధ్యక్షులపై సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గార్ల మండల నివాసి పాలడుగు భాస్కర్ ఘన విజయం సాధించటంతో గార్ల మండల సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం ప్రజా సంఘాల నాయకుల తరపున అభినందనలు తెలియజేశారు...



# గృహ జ్యోతి పథకంతో ఖమ్మం పాడులో హర్షాతిరేకాలు

**కెరటం న్యూస్ మధిర**

కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల లో భాగంగా ఖమ్మంపాడు గ్రామంలో జీరో కరెంటు బిల్లులు వచ్చిన సందర్భంగా ఖమ్మంపాడు కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబుతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మువ్వా వెంకయ్య బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా ఖమ్మంపాడు లో జీరో బిల్లులో వచ్చినాయని దీనితో గ్రామస్తులు ఆనందం వెల్లి విరిసిందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మరియు విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.



# శెట్టి వారి ఓనిల ఫంక్షన్‌కి హాజరైన కెరటం న్యూస్ ప్రతినిధి అలవాల నరేందర్

**కెరటం న్యూస్ ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం వాస్తవ్యులు శెట్టి లింగయ్య వారి సతీమణి శ్రీలత కుమార్తె ఓణీల ఫంక్షన్ కార్యక్రమానికి విచ్చేసిన కెరటం న్యూస్ ప్రతినిధి కెమెరామెన్ అలవాల నరేందర్ మరియు వారి కుటుంబ సభ్యులు. ఎన్నో సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకటైన అన్నదమ్ములు మరియు బావ బామ్మర్దులు ఇలాంటి సంతోషమైన రోజు గతంలో ఎప్పుడో వచ్చింది అని తెలియజేశారు. ఇప్పుడుజరుగుతున్న కార్యక్రమంలో అందరూ కలిసికట్టుగా కలిసి సంతోషంగా సుఖ సంతోషాలతో మాట్లాడుతూ చిందులు వేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు అంటూ నరేందర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి శుభకార్యాలకు ఇలానే సంతోషంగా జీవితం గడపాలని కొనియాడారు. ఇందులో భాగంగా అయినటువంటి మేనమామ అలవాల రామారావు అందరూ కలిసి ఇలా జీవితకాలం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని తెలియజేశారు. ఇందులో ప్రముఖులు అలవాల రామారావు, అలవాల నరేందర్, అలవాల నాగరాజు, అలవాల శీను, అలవాల రామకృష్ణ, ఏసు హుస్సేన్, వత్సవాయి హరినాథ్, మరియు జానకి రాములు ( అపరి) వారి వల్ల కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన



కెరటం న్యూస్ ఖమ్మం
రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం. మీ వద్దకే ప్రజా పాలనను తీసుకొచ్చాం. ఆనాడు. సోనియా గాంధీ చెప్పినట్లు ఇది పేదవాడి ప్రభుత్వం. వారి కష్టాలు తీర్చే లా మీ ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని నిన్న కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. మా ప్రభుత్వం వచ్చాక మూడు నెలల్లోనే 31,000 ఉద్యోగాలు ఇచ్చాం. గత ప్రభుత్వ వైఫల్యంతో, టీ ఎస్ పీ ఎస్ ద్వారా నియమించాల్సి న 2లక్షల ఉద్యోగాలు పేరుకుపోయి వున్నాయి. యుద్ధ ప్రాతిపదికన గ్రూప్ 1నుంచి గ్రూప్ 4 వరకు నోటిఫికేషన్లు పిలిచాం. మెగా డీఎస్సీ ద్వారా 11,062 ఉద్యోగాలను ప్రకటించింది ఈ ప్రభుత్వం. మీ ప్రభుత్వం. డీఎస్సీలో 2008లో అర్హులైన వారికి గత ప్రభుత్వం మొండి చేయి చూపింది. మేం వారందరినీ ప్రభుత్వ ఉద్యోగస్తులుగా అతి త్వరలో ఆర్డర్ ఇవ్వబోతున్నం. ఎమ్మెల్యేను ప్రజలు తేలికగా, నేరుగా కలుసుకోవచ్చు. ముఖ్యమంత్రిని కూడా నేరుగా వెళ్లి కలవచ్చు. ప్రజా ప్రభుత్వంలో మా పాలన అలా ఉంటుంది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకే దిక్కుండేది కాదు. ఇక సామాన్యుల సంగతి అంతే. అన్నా అలా కష్టం వచ్చిందని ఎవరొచ్చి కలిసినా... అండగా నిలుస్తా. మీ పెద్దదిక్కుగా ఉంటా. ప్రజలందరి అండదండలతో కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది అని అన్నారు

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్ ప్రారంభం



➤ **జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ బి వెంకటేశ్వర్లు**

కెరటం న్యూస్-నేలకొండపల్లి 13
నేలకొండపల్లి మండల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతనంగా ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్ను ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ మంగళ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డిసిహెచ్ఎస్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి బుధవారము నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయబడుతుందన్నారు. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన



కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆస్మా (గైనకాలజిస్ట్), డాక్టర్ రాజేష్, డాక్టర్ కవిత, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ రమణ మూర్తి, సిహెచ్ఓ దుర్గ, స్టాఫ్ నర్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నవ దంపతులకు ఆశీర్వాదం

కెరటం న్యూస్ మధిర
మధిర మున్సిపాలిటీ 18 వ వార్డుకు చెందిన వలిశెట్టి శ్రీను కూతురు వివాహానికి సాయిబాబా కళ్యాణపు మండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మరియు వార్డ్ కౌన్సిలర్ అరిగే రజిని, పార్టీ సెక్రటరీ అరిగే శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ నాయకులు బోయపాటి వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి

కెరటం న్యూస్ మధిర



తెలంగాణా రాష్ట్రంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ పేద మధ్య తరగతి ప్రజల చిరకాల స్వప్నం అయిన సొంతయింటి కలలను తుంగలో తొక్కి ప్రజలను పీడించి ఎల్ ఆర్ ఎస్ పేరుతో ప్రజల కష్టించి దాచుకున్న సొమ్మును అప్పనంగా దోచుకున్నారని బెజవాడ రవి విమర్శించారు. ఎల్ ఆర్ ఎస్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినా ఆనాటి కెసిఆర్ ఫాసిస్ట్ ప్రభుత్వం లో పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని నేడు ప్రజల కలలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు గుది బండగా మారిన ఈ ఎల్ఆర్ఎస్ ను తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ పెట్టి రద్దుచేయడం ద్వారా తెలంగాణా రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజల సొంతయింటి కలను సాకారం చేసిన వారవుతారని ఆ దిశగా ప్రభుత్వం పక్షాన ప్రజలకు భరోసా కల్పించాలని బెజవాడ రవిబాబు కోరారు.

## ఈ ఎంఆర్ ఎస్ పాఠశాలలో ఖాళీ ఉద్యోగాలను ఆదివాసి నిరుద్యోగులతోనే భర్తీ చేయాలి

**ఏఎస్పి ఏవిఎస్పి**

కెరటం న్యూస్ మార్చి 13 దుమ్ముగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈఎంఆర్ ఎస్ పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఆదివాసి నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని ఏ ఎస్ పి ఏవిఎస్పి సంఘాలు డిమాండ్ చేశాయి ఈ మేరకు బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర ఆదివాసి నిరుద్యోగుల సమస్యలపై ఎల్.టి ఆర్ అంశాల పరిష్కారం కొరకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏకలవ్య మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు హాస్టల్ వార్డెన్ మ్యాట్రిన్ ఎలక్ట్రిషన్ సెక్యూరిటీ గార్డ్ అటెండర్ పోస్టుల కోసం గతంలో ఇన్చార్జి ఆర్ సి ఓ గా ఉన్న డేవిడ్ రాజు తెలిపిన ప్రకారం ఒక్కొక్క పోస్ట్ కు సంబంధించి దరఖాస్తు ఫీజు నిమిత్తం



వంద రూపాయలు ఒక్కొక్క పోస్టుకు వేలాదిమంది ఆదివాసి అభ్యర్థులను దరఖాస్తులను తీసుకున్నారని ఎనిమిది నెలల క్రితం అట్టి ఉద్యోగాలకు దరఖాస్తు చేయడం జరిగిందని వాపోయారు అటువంటి ఉద్యోగాల విషయంలో ఇప్పటివరకు ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో లేదో తెలియడం లేదని వాపోయారు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న ఆదివాసి నిరుద్యోగులు ఆశగా చూస్తున్నారని వారి ఆశలు నీరుగారిపోయే పరిస్థితి కనపడుతుందని తమరి చొరవతో ఆ ఉద్యోగాలు ఆదివాసి నిరుద్యోగులతో పూర్తిగా భర్తీ చేయలని విజ్ఞప్తి చేశారు ఈ సమస్యపై పి ఓ సానుకూలంగా స్పందిస్తూ ఈఎంఆర్ ఎస్ లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ ఉద్యోగాలు ఇంతవరకు భర్తీ చేయలేదని తెలిపినట్లు తెలిపారు భూ బదలాయింపులపై ఫిర్యాదు ఇస్తే వాటి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని పి ఓ ఆమె ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు నాయకులు కోరం మురళి శ్యామల గోవింద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు



## కమ్మ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

కెరటం న్యూస్ మధిర:
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం వినతి పత్రం అందచేశారు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని కమ్మవారిలో కూడా కడు పేదవారు ఉన్నారని వారి పిల్లల విద్యా వ్యాపార పరంగా అభివృద్ధి లోకి వచ్చేందుకు కమ్మ కార్పొరేషన్ ఎంత అవసరమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కమ్మవారు చేసిన కృషిని మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు .

## నేటి పొంగులేటి పర్యటన వాయిదా

కెరటం న్యూస్ ఖమ్మం:



ది : 14-03-2024వ తేదీన అనగా గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో జరగాల్సిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన అనివార్య కారణాల రీత్యా వాయిదా వేయడం జరిగింది. తదుపరి పర్యటన తేదీని త్వరలోనే వెల్లడించడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించగలరు.

## మీ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోండి తాసిల్దార్ చంద్రశేఖర్ రావు

కెరటం న్యూస్ మార్చి 13 దుమ్ముగూడెం
త్వరలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి మీ భవిష్యత్తుకి మంచి పునాదులు వేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ విద్యార్థులను కోరారు నరసాపురం సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నంత పాఠశాలలో 10 విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు తెలియజేసే కార్యక్రమం బుధవారం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దుమ్ముగూడెం మండల తహసిల్దార్ పి చంద్రశేఖర రావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థి దశలో ఎన్నో అనుభూతులు మధుర స్మృతులుగా నిలిచిపోతాయని ఎందరో మిత్రులు స్నేహితులు పరిచయం అవుతారని ఈ అనుబంధాలే చిరకాలం మీతో ఉంటాయని అన్నారు విద్యార్థులు ఎటువంటి ఆందోళన లెకుండా 10 పరీక్షలను రాయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పరీక్షలు రాసి మంచి మార్కులతో పాసై మీకు, మీ కుటుంబానికి, మండలానికి మంచి పేరు తేవాలని రేపటి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు పరీక్షా సమయం లో పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు, పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు గడిచిన తరగతుల అనుభూతులను అనుభవాలను పంచుకుంటు ఒకరినొకరు ఆ లింగనాలు చేసుకుంటూ అభినందనలు తెలుపుకున్నారు. ఈ సమ్మవేసమును ఏర్పాటు చేసిన తొమ్మిది విద్యార్థులు పది పరీక్షలు రాయబోయే వారి అన్నయ్య లకు, అక్కయ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

కెరటం న్యూస్ ఖమ్మం అర్బన్ :



రఘునాధపాలెం మండల కేంద్రం లోని పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం లో గుర్జ కళావతి గారికి కళ్యాణ లక్ష్మి చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ మాలీదు జగన్, నాగులు మీరా, వెంకటేశ్వరవు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. సిద్దిక్ చేతుల మీదుగా గుర్జా కళావతి కి చెక్కును అందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఆర్ వో ఆఫీస్ నుండి శ్రీను ఉపేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు ఏసు మృతి



కెరటం న్యూస్ ఖమ్మం రూరల్
మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు గడ్డికొప్పుల యేసు (68) సోమవారం మృతి చెందారు. యేసు మృతదేహాన్ని సిపిఎం జిల్లా ఇన్చార్జ్ కార్యదర్శి యర్రా శ్రీకాంత్, పాలేరు ఇన్చార్జ్ బండి రమేష్ లు యేసు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తన జీవితాంతం సిపిఎం అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి యేసు అన్నారు. వ్యవసాయ కూలీలను ఏకం చేసి అనేక పోరాటాలు చేసిన చరిత్ర యేసుదన్నారు. యేసు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. యేసు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, షేక్ బషీరుద్దీన్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి సదానంద్, మంగళ గూడెం జోన్ కన్వీనర్ వడ్లమూడి నాగేశ్వరరావు, పల్లెగూడెం శాఖ కార్యదర్శి మునగాల లాల్ బాబు, సిపిఎం నాయకులు మద్ది వెంకటరెడ్డి, కొప్పుల ఉపేందర్, దండగల రాంబాబు, వడ్లమూడి మల్లయ్య, లక్ష్మయ్య, వెంకన్న, రామకృష్ణ, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు లింగా శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు మురళి తదితరులు ఉన్నారు.



## ఉద్యమ నేత నేతృత్వంలో మహా పాద యాత్ర

కెరటం న్యూస్ ఖమ్మం మార్చి 13
అన్నారపు నాగ రామాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు జనగణలో కులగలను కోసం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో. బుదవారం హైదరాబాద్లోని విద్యానగర్ నుండి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వరకు యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఉద్యమ నేత నేతృత్వంలో జరిగినటువంటి మహా పాద యాత్రకు ఖమ్మం జిల్లా యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి, విద్యార్థి ఖమ్మం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నుంచి యువత విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్ర మానికి వివిధ జిల్లాల యువజన సంఘం అధ్యక్షులు ఉపాధ్య క్షులు సంక్షేమ సంఘం అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది, రాబోయే కాలంలో బీసీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపుని ఖండిస్తూ త్వరలో బీసీ జోడోయాత్ర ప్రారంభం కానున్నట్టు జాతీయ అధ్యక్షులు భరత్, రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ వివరించడం జరిగింది

## రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా మారుస్తాం

కెరటం న్యూస్ మధిర
మధిరలో పలు అభివృద్ధి పనులకు బుధవారం రాష్ట్ర మంత్రులు శంకుస్థాపనలు చేశారు. హెలికాప్టర్లో మధిరకు చేరుకున్న రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి లకు హెలిపాడ్ లో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా జూనియర్ కాలేజీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మధిర ట్యాంక్ బండ్ నుండి నిదానపురం క్రాస్ రోడ్డు వరకు పది కోట్ల రూపాయలతో నిర్మించే నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆత్కూరు నుండి మధిరకు వచ్చే బైపాస్ రోడ్డు ను డబల్ రోడ్డు గా మార్చే పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు మూడో జోన్ గా ఉన్న మధిర ప్రాంతాన్ని రెండో జోన్ కు మారుస్తున్నట్లు ప్రకటించారు. దీనితో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మాట్లాడుతూ రాష్ట్రంలో మధిర నియోజకవర్గాన్ని అగ్ర భాగాన నిలుపుతానన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి ఎకరా భూమికి నీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు. రైతుబంధు విషయంలో ప్రభుత్వం రైతులకి ఇవ్వడానికే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలో 200 యూనిట్లు లోపు ఉన్న వారికి జీరో బిల్లులు ఇవ్వడం అయిందని దీంతో రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి పనులు మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా కుంటు పడకుండా పనిచేసుకుంటూ పోతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను ఎదుర్కొనే శక్తి బిజెపి, బి.ఆర్.ఎస్ ల కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, వాసిరెడ్డి రామనాథ, ఎంపీపీ ఎం లలిత , మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, మల్లాది వాసు, కోనా దనికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, నిడమానూరు వంశీ, పారు పల్లి విజయ్, ధారా బాలరాజు, మువ్వా వెంకయ్య బాబు, తెలుగుదేశం నాయకులు మల్లాది హనుమంతరావు, తలపుల వెంకటేశ్వర్లు, కోట డేవిడ్, మోదుగు బాబు లతో పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## దూదేకులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**దూదేకులం ను ప్రభుత్వం ఆదుకోవాలి**
**విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా**

కెరటం న్యూస్ ఖమ్మం, మార్చి13
చూదేకుల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నూర్బాష్ దూదేకుల (బి.సి) ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 18 లక్షల జనాభా కలిగిన దూదేకుల కులాలకు ఇందిరమ్మ రాజ్యంలో తగిన గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. 16కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం మాదేకులను కూడా బిసిలుగా పరిగణించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో కార్పొరేషన్ను ఏర్పాటు చేశారని కాని తెలంగాణలో మాత్రం ఏర్పాటు చేయకపోవడం బాధకరమని అన్నారు. గత ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించిన పట్టించుకోలేదని తమ సమస్యలు పరిశీలించాలని విజ్ఞప్తి చేసినా ఏనాడు కూడా గత ప్రభుత్వం చెవిన పెట్టలేదని ఆవేదన వెళ్లిబుచ్చారు. దూదేకుల ముస్లిం మైనార్టీలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలని ఆ దిశగానే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తమ ఓటు అనుకూలంగా పడ్డాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరుగుతుందని భరోసాతో వేడుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి దూబేకుల కులకు కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దానివేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీనాబీ, జిల్లా అధ్యక్షులు రహీమ్బాషా, నగర అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సభ్యులు లాల్ సా బ్ సాహెబ్ హుస్సేన్, సిద్దిక్పషా, మదర్శి తదితరులు పాల్గొన్నారు.